తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
16 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

పంచాయతీ ఆఫీసులో పెత్తనం ఎవరిది?

కార్యదర్శి కుర్చీలో సర్పంచ్ భర్త దర్జా!

- నిలదీసిన గ్రామస్తులకు ఇది సెక్రటరీ కుర్చీ కాదు అంటూ వితండవాదం
- సెలవు రోజున కార్యాలయంలో ఇదేం రాజ్యాంగం?
- ప్రభుత్వ కుర్చీకి ఉన్న గౌరవం ఇదేనా అంటూ మండిపడుతున్న గ్రామస్తులు
- సోమవారం తేలనున్న కుర్చీ అసలు కథ!

మాడుగులపల్లి, నవంబర్ 15 (జనంసాక్షి):
ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్నది సర్పంచ్‌ను అయితే పెత్తనం చెలాయించేది మాత్రం వారి భర్తలు! ఈ షాడో రాజకీయాలకు నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం తాజా వేదికైంది ఏకంగా ప్రభుత్వ అధికారి అయిన పంచాయతీ కార్యదర్శి కూర్చోవాల్సిన కుర్చీలోనే సర్పంచ్ భర్త దర్జాగా తిష్ట వేయడం ఇప్పుడు మండల వ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది.


అసలేం జరిగింది?
ఆదివారం కావడంతో పంచాయతీ కార్యదర్శి విధులకు హాజరుకాలేదు. ఇదే అదనుగా భావించారో ఏమో కానీ, సర్పంచ్ భర్త పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఏకంగా పంచాయతీ కార్యదర్శి సీట్లో కూర్చుని దర్జా ఒలకబోశారు. అదే సమయంలో కొన్ని పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన గ్రామస్తులు ఈ దృశ్యాన్ని చూసి విస్తుపోయారు. ఒక ప్రభుత్వ అధికారి స్థానంలో సంబంధం లేని వ్యక్తి కూర్చోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అయ్యా.. ఇది పంచాయతీ కార్యదర్శి కుర్చీ కదా, మీరు ఇందులో ఎలా కూర్చుంటారు? అని సూటిగా ప్రశ్నించారు.

తప్పు ఒప్పుకోకపోగా వితండవాదం!
గ్రామస్తులు ప్రశ్నించగానే సర్పంచ్ భర్త తప్పు తెలుసుకుని పక్కకు తప్పుకోవాల్సింది పోయి, ఇది కార్యదర్శి కుర్చీ కాదు అంటూ వితండవాదానికి దిగడం అక్కడున్న వారిని విస్మయానికి గురిచేసింది. ఆయన సమాధానం విన్న గ్రామస్తులు అవాక్కయ్యారు.

ప్రభుత్వ ఆఫీసా.. సొంత జాగీరా?
గ్రామ పంచాయతీ కార్యాలయం అంటే ప్రజల పన్నులతో నడిచే పవిత్రమైన ప్రభుత్వ కార్యాలయం అందులో ఉండే ప్రతి వస్తువుకు, ముఖ్యంగా అధికారి కుర్చీకి ఒక ప్రోటోకాల్, గౌరవం ఉంటాయి మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి భర్తలు పెత్తనం చెలాయించకూడదని ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా, ఏకంగా అధికారి కుర్చీలోనే కూర్చుని, పైగా అది ఆయనది కాదని వాదించడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని గ్రామస్తులు మండిపడుతున్నారు ఆఫీసులో కార్యదర్శికి ప్రత్యేక కుర్చీ లేకపోతే, ఇంకెవరికి ఉంటుందని వారు ఎద్దేవా చేస్తున్నారు.

సోమవారం తేలనున్న అసలు బండారం!
ఆదివారం సెలవు దినం కావడంతో ఈ వ్యవహారంపై కార్యదర్శి స్పందన తెలియరాలేదు ఈ ఘటనపై వివరణ కోరేందుకు జనం సాక్షి ప్రతినిధి సర్పంచ్ భర్తను సంప్రదించే ప్రయత్నం చేయగా, ఆయన అందుబాటులోకి రాలేదు సోమవారం పంచాయతీ కార్యదర్శి విధులకు హాజరైన తర్వాతే అసలు నిజం బయటపడనుంది ఆ కుర్చీ తనదా? కాదా? అనేది కార్యదర్శే తేల్చాల్సి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయంలో పెత్తనం చెలాయిస్తున్న వారిపై మండల స్థాయి అధికారులు తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని చిరుమర్తి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

నేను కూర్చుంటే తప్పేంటి? అసలు ఇది కార్యదర్శి కుర్చీయే కాదు!
నిలదీసిన గ్రామస్తులకు సర్పంచ్ భర్త ఇచ్చిన వింత సమాధానం ఇదీ! అధికారం చేతిలో ఉందని ఏకంగా ప్రభుత్వ అధికారి సీటుకే ఎసరు పెట్టిన ఈ వ్యవహారంపై సోమవారం పంచాయతీ కార్యదర్శి ఎలా స్పందిస్తారోనని గ్రామమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.



పాల్వంచలో వడ్డీ వ్యాపారుల ‘మాయాజాలం’

4 లక్షల అప్పుకు... నాలుగు రెట్లు సొమ్ము స్వాహా!

బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

వార్తా లోపలి పేజీలో



విజిలెన్స్ దెబ్బకు క్వారీలు బంద్

- మూడు రోజులుగా కంకర సరఫరా నిలిపివేత
- తనిఖీల భయమా.. నిబంధనల ఉల్లంఘనలా?
- రాయల్టీ చెల్లింపులపై అనుమానాలు..
- మైనింగ్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు

ఖమ్మంబ్యూరో, (జనంసాక్షి) :
ఖమ్మం జిల్లాలో కంకర క్వారీల వ్యవహారం ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. నిత్యం వందలాది లారీలతో సందడిగా ఉండే క్వారీలు ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో మూతపడిన పరిస్థితి కనిపిస్తోంది. విజిలెన్స్ తనిఖీల నేపథ్యంలో కొన్ని క్వారీల్లో మూడు రోజులుగా కంకర సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. కంకర కోసం వెళ్లిన వినియోగదారులకు మరో ఐదారు రోజుల వరకు సరఫరా ఉండకపోవచ్చని సమాధానాలు వస్తున్నాయి. దీంతో అసలు క్వారీల్లో ఏం జరుగుతోంది? విజిలెన్స్ తనిఖీలకు నిర్వాహకులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జిల్లాలో సుమారు 15కు పైగా కంకర క్వారీలు, క్రషర్లు ఉన్నట్లు సమాచారం. వీటి నుంచి ప్రతిరోజూ

వార్తా లోపలి పేజీలో



జనంసాక్షి

విజిలెన్స్ దెబ్బకు క్వారీలు బంద్

వేలాది టన్నుల కంకర నిర్మాణ రంగానికి సరఫరా అవుతోంది. అయితే కొందరు క్వారీ నిర్వాహకులు రాయల్టీ, రవాణా ఖర్చుల పేరుతో వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ విషయంలోనూ కొన్ని క్వారీల నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు, రాయల్టీ చెల్లింపులు, రవాణా పత్రాల విషయంలో నిబంధనలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా లేదా అన్నది అధికారుల తనిఖీల్లో తేలాల్సి ఉంది.

తనిఖీల సమాచారం వస్తే కార్యకలాపాలకు బ్రేక్

విజిలెన్స్ తనిఖీల నేపథ్యంలో కొన్ని క్వారీల్లో కంకర సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. కంకర కొనుగోలు కోసం క్వారీల వద్దకు వెళుతున్న వారికి సరఫరా లేదని, మరో ఐదారు రోజులు వేచి చూడాలని చెబుతున్నట్లు సమాచారం. కొన్ని క్వారీలను తాత్కాలికంగా మూసివేసినట్లు ప్రచారం జరుగుతోంది. తనిఖీలు జరుగుతున్నాయన్న కారణంతో సరఫరా నిలిపివేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్నది అంతుచిక్కడం లేదు. క్వారీల నిర్వహణలో ఎలాంటి ఉల్లంఘనలు లేనప్పుడు కార్యకలాపాలు నిలిపివేయాల్సిన అవసరం ఏమిటన్న ప్రశ్నలు వినియోగదారుల నుంచి వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండేనా?

కంకర క్వారీల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ పూర్తిస్థాయిలో చేరుతోందా? కొన్ని చోట్ల రాయల్టీ చెల్లింపులు లేకుండానే కంకర తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వినియోగదారుల నుంచి రాయల్టీ పేరుతో వసూలు చేస్తున్న మొత్తాలు ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయా లేదా అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపడితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మైనింగ్ అధికారుల పర్యవేక్షణ ఏమైంది?

జిల్లాలో ఇన్ని క్వారీలు, క్రషర్లు నిర్వహిస్తున్నప్పటికీ వాటిపై నిరంతర పర్యవేక్షణ ఎంతవరకు జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిబంధనల అమలును పరిశీలించాల్సిన మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? అక్రమాలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటున్నారా? లేక తనిఖీలకే పరిమితమవుతున్నారా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్వారీల్లో అక్రమాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నిర్మాణ రంగానికి కంకర కష్టాలు

మూడు రోజులుగా కొన్ని క్వారీల నుంచి సరఫరా నిలిచిపోవడంతో నిర్మాణ రంగంపై ప్రభావం పడుతోంది. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారు కంకర కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సరఫరా నిలిచిపోవడం వల్ల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, మైనింగ్ శాఖ అధికారులు స్పందించి క్వారీల్లో తనిఖీలు నిర్వహించి, రాయల్టీ చెల్లింపులు, అనుమతులు, రవాణా పత్రాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటూనే నిబంధనల ప్రకారం నిర్వహించే క్వారీల నుంచి కంకర సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



గిరిజన చిన్నారుల వైద్య పరీక్షలకు రూ.15 లక్షల నిధులు

భద్రాచలం రెడ్‌క్రాస్ శాఖకు ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆర్థిక సహాయం

భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి)

ఏజెన్సీ ప్రాంతంలోని పేద, గిరిజన చిన్నారులకు రక్త సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తించి, సకాలంలో వైద్యం అందించేందుకు భద్రాచలం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖకు రూ. 15 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. హెచ్‌పీఎల్‌సీ పరీక్షల నిర్వహణ కోసం ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ కేంద్ర కమిటీ 2026?27 సంవత్సరానికి ఈ నిధులను కేటాయించింది. భద్రాచలం రెడ్‌క్రాస్ శాఖ వ్యవస్థాపక సభ్యులు, ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ చేసిన నిరంతర కృషి, సేవా కార్యక్రమాల ఫలితంగా ఈ నిధులు మంజూరయ్యాయి. ఏజెన్సీ ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా, తలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులను ప్రాథమిక దశలోనే గుర్తించడం ఎంతో అవసరం. అయితే వ్యాధి నిర్ధారణకు అవసరమైన హెచ్‌పీఎల్‌సీ పరీక్షలు ఖరీదైనవి కావడంతో పేద, గిరిజన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్షలు చేయించుకోలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో మంజూరైన నిధులతో వందలాది మంది గిరిజన చిన్నారులకు ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే అవకాశం కలగనుంది. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లోని పేద కుటుంబాలకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా చిన్నారులకు అవసరమైన వైద్య సలహాలు, చికిత్స అందించేందుకు వీలవుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ పిన్నింటి రాజశేఖర్‌ను భద్రాచలానికి చెందిన వైద్యులు అభినందించారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం ఎప్పుడు?

హైకోర్టు ఆదేశాలు, కేకే కమిటీ నివేదిక ఉన్నా అమలులో జాప్యమెందుకు?

ఉద్యమకారుల కన్నీళ్లు తుడవాలి - ఖమ్మం జిల్లా టీ జేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్

తిరుమలాయపాలెం, నవంబర్ 15 (జనంసాక్షి)



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను, కుటుంబాలను సైతం పక్కనపెట్టి పోరాడిన ఉద్యమకారులకు నేటికీ సరైన గుర్తింపు, న్యాయం దక్కకపోవడం విచారకరమని ఖమ్మం జిల్లా టీ జేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు పెన్షన్లు, ఇంటి స్థలాలు కల్పించాలని హైకోర్టు 2026 ఫిబ్రవరి 23న ఆదేశించినా, 264 రోజులు గడుస్తున్నా అమలులో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కేకే కమిటీ ఆగస్టు 30న నివేదిక సమర్పించినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. కమిటీ వ్యవహారశైలిపై ఉద్యమకారులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా అర్హులను గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల్లో చాలామంది వృద్ధాప్యంలోకి చేరుకున్నారని, మరికొందరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా కాలయాపన చేయకుండా పెన్షన్లు, ఇంటి స్థలాల హామీలను తక్షణమే అమలు చేసి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని మందడి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు.

కారు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు

వలిగొండ, నవంబర్ 15 (జనంసాక్షి)



ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు పదో తరగతి విద్యార్థులు తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని సుంకిశాల గ్రామ వద్ద చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన నక్కల వర్షిత్ రెడ్డి (17), కాటేపల్లి గ్రామానికి చెందిన ఎలగందుల సాయి చరణ్ (16) ఆదివారం ప్రత్యేక తరగతులకు హాజరై బైక్‌పై స్వగ్రామాలకు తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, వర్షిత్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాల్వంచలో వడ్డీ వ్యాపారుల 'మాయాజాలం'

○4 లక్షల అప్పుకు... నాలుగు రెట్లు సొమ్ము స్వాహా!

○బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

కొత్తగూడెం క్రైమ్, నవంబర్15 (జనంసాక్షి): పారిశ్రామిక ప్రాంతంగా పేరున్న పాల్వంచలో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు హద్దుమీరుతున్నాయి. అత్యవసర పరిస్థితులను అడ్డుపెట్టుకుని అమాయకులను నిండా ముంచేస్తున్న వడ్డీ వ్యాపారుల బండారం తాజాగా బట్టబయలైంది.

అసలు ఏం జరిగింది?

పాల్వంచకు చెందిన 61 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి తన అత్యవసర అవసరాల కోసం, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని ఒక వడ్డీ వ్యాపారి వద్ద నూటికి మూడు రూపాయల వడ్డీ చొప్పున రూ. 4 లక్షలు అప్పు తీసుకున్నాడు. అప్పు ఇచ్చే సమయంలోనే పూచీకత్తు పేరుతో ఖాళీ బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులపై వేలిముద్రలు తీసుకున్నారు. అయితే అసలు, వడ్డీతో సహా మొత్తం అప్పు చెల్లించినప్పటికీ ఆ పత్రాలను వెనక్కి ఇవ్వకుండా ఆ వ్యాపారి కాలయాపన చేస్తూ వచ్చాడు. ఇక్కడే అసలు సినిమా మొదలైంది! బాధితుడికి తెలియకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని అతని ఖాతాకు వేరే మొబైల్ నంబర్‌ను అనుసంధానించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఖాతాలో జమ అయిన సొమ్మును విడతల వారీగా వేరే ఖాతాలకు మళ్ళించి, నాలుగు రెట్ల సొమ్మును గుట్టుచప్పుడు కాకుండా కాజేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు.


సెటిల్‌మెంట్ల పేరుతో బెదిరింపులు..

తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీసిన బాధితుడిపైనే నిందితులు ఎదురుదాడికి దిగారు. గతంలో తీసుకున్న ఖాళీ పత్రాలను అడ్డుపెట్టి తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని, కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడతామని బెదిరింపులకు దిగుతున్నారు. ఈ వివాదాన్ని సెటిల్‌మెంట్ చేయాలంటూ ఒక రౌడీషీటర్, కేటీపీఎస్ ఉద్యోగి రంగంలోకి దిగి ప్రాణహాని హెచ్చరికలు చేస్తుండటంతో బాధితుడు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాడు.

అధికారుల సమగ్ర విచారణకు డిమాండ్!

కేవలం అప్పు లావాదేవీల వివాదంగానే కాకుండా, బ్యాంకు ఖాతాకు మొబైల్ నంబర్ ఎలా మారు?దింది? ఓటీపీలు, డిజిటల్ లావాదేవీలు ఎవరు నిర్వహించారు? అనే కోణంలో లోతైన దర్యాప్తు జరగాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు సాగిస్తున్న ఈ దోపిడీపై అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం..

అధిక వడ్డీ వ్యాపారం: సామాన్యుడిపై భారం



అంగవైకల్యం శరీరానికే.. ఆత్మవిశ్వాసానికి కాదు!

పుట్టుకతో పోలియో.. అయినా పట్టుదలతో స్వయం ఉపాధిలో రాణింపు

డీటీపీ, జిరాక్స్ సెంటర్ ద్వారా ఏళ్లుగా ప్రజలకు సేవలు..

ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న పోలిశెట్టి విజయ జీవన ప్రయాణం

దేవరకొండ, నవంబర్ 15 (జనంసాక్షి):
ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం చిన్నబోతుంది.. పట్టుదల ముందు కష్టాలు తలవంచుతాయి. శారీరక వైకల్యం ఉన్నంత మాత్రాన జీవితంలో వెనుకబడి పోవాల్సిన అవసరం లేదని నిరూపిస్తున్నారు దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి పోలిశెట్టి చంద్రమౌళి – చంద్రకళల కుమార్తె పోలిశెట్టి విజయ. పుట్టుకతోనే పోలియో బారినపడి నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, డిగ్రీ వరకు చదివి ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా తన కాళ్లపై తాను నిలబడాలనే సంకల్పంతో స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా దేవరకొండ పట్టణంలో స్థానిక తహసీల్దార్ కార్యక్రమం వద్ద డీటీపీ,జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తూ ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు, ధ్రువపత్రాలు, ఇతర ఆన్‌లైన్ సేవల కోసం తన వద్దకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహకారం అందిస్తున్నారు. శారీరక పరిమితులు ఉన్నప్పటికీ వాటిని అడ్డంకులుగా భావించకుండా తన పని తాను చేసుకుంటూ ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారు.సాధారణంగా చిన్న చిన్న సమస్యలకే కొందరు నిరాశకు గురవుతుంటారు. కానీ పోలిశెట్టి విజయ మాత్రం తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు. తనకు నడవడానికి ఇబ్బంది ఉన్నా.. తన ఆలోచనలకు, ఆశయాలకు మాత్రం ఎలాంటి పరిమితులు లేవని తన జీవన ప్రయాణం ద్వారా చాటిచెబుతున్నారు. తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ తనను ఆశ్రయించే వారికి సేవలందిస్తూ, ఇతరుల్లోనూ ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. అంగవైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు, మనోధైర్యానికి కాదని తన జీవితంతో నిరూపిస్తున్నారు.



విజయ జీవితం ఒక సందేశం..
వైకల్యం ఉన్నవారికి సమాజం సానుభూతి చూపడం కంటే అవకాశాలు, ప్రోత్సాహం, గౌరవం అందించాలి. పుట్టుకతో పోలియో కారణంగా శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఎన్నో సంవత్సరాలుగా డీటీపీ సెంటర్ నిర్వహిస్తూ స్వయం ఉపాధిలో రాణిస్తున్న పోలిశెట్టి విజయ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సమస్యలను అధిగమిస్తూ ఇతరులకు సేవలందించడం అభినందనీయం. శారీరక వైకల్యం మనిషి సంకల్పానికి అడ్డుకాదని, ధైర్యం, ఆత్మస్థైర్యం ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆమె ప్రయాణం చాటిచెబుతోంది. విజయ జీవితం కష్టాలను ఎదుర్కొంటున్న ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.

పోలిశెట్టి విజయ మాటల్లోనే..
"పుట్టుకతోనే పోలియో కారణంగా శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఎవరి మీద ఆధారపడకుండా నా కాళ్లపై నేను నిలబడాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాను. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు. ఎన్నో సంవత్సరాలుగా డీటీపీ సెంటర్ నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. శారీరక వైకల్యం ఉన్నంత మాత్రాన మన ఆశయాలకు అడ్డుకట్ట పడకూడదు. నాలాంటి వారు నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలి. మాకు సానుభూతి కంటే ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే మరింతగా రాణించగలం" అని విజయ తెలిపారు.

పోలిశెట్టి విజయ, డీటీపీ సెంటర్ నిర్వాహకురాలు, దేవరకొండ.

గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ



భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి) : భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు.ఈ కార్యక్రమాలకు ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల యూనిట్ అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని సూచించారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా వివరిస్తూ లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేయాలని కోరారు. సంబంధిత అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు చేరుకోవాలని, ప్రజల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పీఓ, సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

కళాశాల నుంచి విద్యార్థి అదృశ్యం

ఆచూకీ కోసం పోలీసుల దర్యాప్తు.. కేసు నమోదు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 15, జనంసాక్షి
మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చంద్రుగొండ గ్రామానికి చెందిన విద్యార్థి ఈ నెల 9వ తేదీన ఇంటి నుంచి కళాశాలకు వచ్చాడు. అయితే ఈ నెల 11వ తేదీన కళాశాల సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిన విద్యార్థి తిరిగి కళాశాలకు చేరుకోలేదు. ఎంతకీ విద్యార్థి ఆచూకీ లభించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయసింహారెడ్డి కేసు నమోదు చేశారు. విద్యార్థి ఆచూకీ కనుగొనేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.





నూతన ఎసిబి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎసిబి డీఎస్పీ వై రమేష్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 15 (జనంసాక్షి)
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ కార్యాలయం ఖమ్మంలోని విడోస్ కాలనీ నుండి పాత మున్సిపాలిటీ ఆఫీసులోకి నూతన కార్యాలయాన్ని ఆదివారం ఏసిబి డిఎస్పీ వై.రమేష్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీబీ పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అనేక అవగాహన ప్రభుత్వ కార్యాలయలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు అందించాలని ఆయన సూచించారు.వివరాలు గోప్యంగా ఉస్తామని అవినీతి అక్రమాల అరికట్టడంలో ప్రజలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు

ఖమ్మం, (జనంసాక్షి) :
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్లగూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆదివారం 'ధర్తి ఆబా' భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. ఫిరంగి, ఏటీడీవో పి. రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి. ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గడ్చిరోలిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం బిర్సా ముండా చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో వేడుకలు విజయవంతంగా జరిగాయి.



మంద సరస్వతిని సత్కరించిన కాటం నరసింహారావు

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 15 (జనంసాక్షి)
ఈరోజు ఖమ్మం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర బీసీ అధ్యక్షులు కాటం నరసింహారావు సుమర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో,
ఖమ్మం జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఎన్నికైన మంద సరస్వతిని కాటం నరసింహారావు అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.నాపై అభిమానంతో, ఆత్మీయతతో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన కాటం నరసింహారావు కు మంద సరస్వతి ధన్యవాదాలు తెలిపారు.



జనంసాక్షి

భద్రాచలం-చర్ల రహదారిపై

ప్రయాణం నరకప్రాయం

- అడుగడుగునా భారీ గుంతలు.. వాహనదారులకు ప్రాణసంకటం
- అరగంట ప్రయాణానికి గంటన్నర సమయం..
- ఇసుక లారీలతో మరింత ధ్వంసం..
- దుమ్ము ధూళితో స్థానికుల అవస్థలు..
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు



భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి)

భద్రాచలం?చర్ల ప్రధాన రహదారి ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గం అడుగడుగునా భారీ గుంతలతో పూర్తిగా ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. రోడ్డుపై గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొనడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి దుస్థితిపై పాలకులు, సంబంధిత అధికారులు స్పందించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం నుంచి పర్ణశాల వరకు సాధారణంగా అరగంటలో చేరుకోవాల్సిన ప్రయాణానికి ప్రస్తుతం గంటన్నర సమయం పడుతోంది. రహదారి గుంతలమయంగా మారడంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ముఖ్యంగా పర్ణశాల శ్రీరామాలయానికి వెళ్లే భక్తులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఈ రహదారి ప్రయాణం ఇబ్బందికరంగా మారింది.

- ఇసుక లారీలతో మరింత నష్టం

ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తుండటంతో ఇప్పటికే దెబ్బతిన్న రహదారి మరింతగా ధ్వంసమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారి నిర్వహణ చేపట్టకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. పలుచోట్ల రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొంటున్నాయి.

- దుమ్ము కాలుష్యంతో ప్రజలకు ఇక్కట్లు

గుంతల సమస్యకు తోడు దుమ్ము ధూళి స్థానికులకు మరో సమస్యగా మారింది. వాహనాలు వెళ్లిన ప్రతిసారీ పెద్దఎత్తున దుమ్ము లేస్తూ సమీపంలోని ఇళ్లు, దుకాణాలు, పంట పొలాలపై పేరుకుపోతోంది. ఇళ్లలోకి దుమ్ము చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు, స్థానికులు, వ్యవసాయ కూలీలు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు.

- ప్రమాదాలు జరుగుతున్నా స్పందన కరువు

ఈ రహదారిపై ఇటీవల జరిగిన ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగంలో చలనం లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు సైతం ఇదే మార్గంలో తరచూ ప్రయాణిస్తున్నప్పటికీ రహదారి దుస్థితికి పరిష్కారం చూపకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస మరమ్మతులు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో రహదారి పరిస్థితిని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత ప్రాతిపదికన నూతన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. భారీ ఇసుక లారీల రాకపోకలపై తగిన నియంత్రణ విధించి రహదారి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధిత కుటుంబాలను పరామర్శించడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే పాలకుల బాధ్యతని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. భద్రాచలం?చర్ల ప్రధాన రహదారిపై ప్రయాణం సురక్షితంగా మారేలా అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక ప్రజల ప్రాణాలను ప్రమాదంలోనే వదిలేస్తారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని

విద్యార్థులు తెలుసుకోవాలి

ప్రధాని సందేశాన్ని వీక్షించిన గిరిజన విద్యార్థులు

భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి)

భగవాన్ బిర్సా ముండా గిరిజన సమాజ హక్కుల కోసం సాగించిన పోరాటం, చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఐటీడీఏ పీవో బి. రాహుల్ అన్నారు. బిర్సా ముండా 151వ జయంతి, జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందించిన సందేశాన్ని ఆదివారం ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి అందించిన సందేశాన్ని విద్యార్థులు వీక్షించేందుకు ఐటీడీఏ ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం చేసిన కృషి, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో గిరిజనులు భాగస్వాములు కావాల్సిన ఆవశ్యకతను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది కళ్యాణ్, రాజేష్, సమ్మయ్యతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి చేయాలి

- టీజీవో ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు దిశానిర్దేశం
- సంఘ సభ్యత్వ విస్తరణ, బలోపేతంపై దృష్టి సారించాలని పిలుపు

ఖమ్మం, నవంబర్ 15 (జనంసాక్షి):

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) కేవలం పదవులకే పరిమితం కాకుండా, ఉద్యోగుల గొంతుకగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ఎన్నికైన నూతన సభ్యులు ఏలూరి శ్రీనివాసరావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో బాధ్యతలు అప్పగించడంతో పాటు, జిల్లా నుంచి కనపర్తి వెంకటేశ్వర్లును రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల గెజిటెడ్ అధికారులతో సమన్వయం సాధించి, సభ్యత్వాన్ని విస్తరించడం ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గానికి టీవీన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి గంగవరపు నరేందర్, ఉపాధ్యక్షులు తెళ్లూరి శ్రీనివాసరావు (ఈఓ, ఎస్సీ కార్పొరేషన్), గుగులోతు మోతిలాల్ (డీఈ, ఇరిగేషన్), జాయింట్ సెక్రటరీలు ఇంటూరి భాస్కర్ (ఏఓ), తమ్మిశెట్టి శ్రీనివాస్ (జేఎల్), ఇంజమ్ కృష్ణార్జునరావు (జేఎల్), నాగులపాటి శంకర్ (డీఈఓ), టి. ధరణి కుమార్ (డీఈ, కేఎంసీ), ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం. ఫిరంగి (డీడీ, ట్రైబల్ వెల్ఫేర్), రామిశెట్టి శ్రీనివాస్ (ఏఈ, ఆర్ అండ్ బీ), పబ్లిసిటీ సెక్రటరీలు ఏ. నాగరాజు (డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్), వి. వెంకటేశ్వర్లు (కమర్షియల్ టాక్స్), బనాల శ్రీనివాస్ రెడ్డి (ఎఫ్ఆర్ఓ), కే. కరుణాకర్ (డిప్యూటీ తహసీల్దార్, ఈసీ) పాల్గొన్నారు. వీరితో పాటు టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సింహాచలం, రాంబాబు, యాకయ్య తదితరులు హాజరయ్యారు.



పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర'కు సేవాలాల్ సేన సంపూర్ణ మద్దతు

మాలల చైతన్య యాత్ర సభకు ముఖ్య అతిథిగా భుక్యా నరసింహ నాయక్

ఖమ్మం, (జనంసాక్షి):



ఏన్కూర్ మండలం ఇందిరానగర్ కాలనీలో మాల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర' ప్రారంభ సభకు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ రాథోడ్, మండల అధ్యక్షుడు మజీలాల్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్ మాట్లాడుతూ గిరిజనులు, దళితులు, బహుజనులంతా ఐక్యంగా పోరాడితేనే తమ రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకోగలరని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు చేవెళ్ల సభలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన 12 హామీలను (చేవెళ్ల డిక్లరేషన్) తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రస్తుతం అమలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ విధానంలో రోస్టర్ పాయింట్ల విషయంలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ సర్వేలలో జనాభా లెక్కలను తప్పుగా చూపడాన్ని తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బహుజనులందరూ ఏకమై తమ ఓటు బలంతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల ఆర్గనైజేషన్ కన్వీనర్ దాసరి రమేష్, ఇతర ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో బాలల ప్రజావాణి

సూర్యాపేట (జనంసాక్షి):



బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని నేడు కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సాధారణ ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.ఆరోగ్య సేవలు, వైద్య నదుపాయాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా సమస్యలు, గ్రామాలు, కాలనీల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు, పాఠశాలలకు రవాణా సౌకర్యం వంటి అంశాలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, బాలల భద్రత, సంరక్షణ, రక్షణకు సంబంధించిన సమస్యలతో పాటు ఇతర అవసరాలపై పిల్లలు నేరుగా అధికారులకు వినతిపత్రాలు అందజేయవచ్చని తెలిపారు.పిల్లల గొంతుకను జిల్లా స్థాయి అధికారులకు వినిపించి, వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు.ప్రభుత్వం అందించే హక్కులు, సేవలు, సంక్షేమ పథకాల పై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని పిల్లల ప్రజావాణిని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా తోట శ్యామ్ ప్రసాద్ ఎన్నిక

సూర్యాపేట (జనంసాక్షి)



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా సూర్యాపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తోట శ్యామ్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా లోక్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రం అందుకున్నారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోట శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ తనను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.తోట శ్యామ్ ప్రసాద్ ను రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన సందర్భంగా ఆయనకు సూర్యాపేట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సొసైటీ చైర్మన్ కోటేశ్వరి, వైస్ చైర్మన్ బండారు రాజా, ట్రెజరర్ పెద్దిరెడ్డి గణేష్, సుధా బ్యాంక్ చైర్మన్ మిలా మహదేవ్ , ప్రముఖ న్యాయ వాదులు శశిధర్, సత్యనారాయణ, డాక్టర్ నిర్మల, పొనుగోటి నిర్మల , ఎండి ఫజి యుద్దీన్, పురుషోత్తం, దశరథ, శ్రీహరి రంగారావు , కర్ణాకర్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

36వ అఖిల భారత కిసాన్ సభకు

(ఎఐకేఎస్)తరలిన మండల రైతులు

చింతలపాలెం(జనంసాక్షి)

చింతలపాలెం మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు,వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నల్గొండ పట్టణంలో ఆదివారం ప్రారంభమైన అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్)36వ అఖిలభారత మహాసభల బహిరంగ సభకు తరలి వెళ్లారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో రైతులు నల్గొండకు పయనమయ్యారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి, పంటలకు గిట్టుబాటు ధరల చట్టం సాధన కోసం ఈ జాతీయ మహాసభలు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నా రు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను అడ్డుకోవడానికి దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా ఎర్రజెండాలు చేతబూని నినాదాలు చేస్తూ నల్గొండ ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుల సుందర మాలేశ్వరరెడ్డి,మస్తాన్,మబ్బుల్ పాషా,రామయ్య,ఆదినారాయణ, రామిరెడ్డి, భూలక్ష్మి,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మంటలను అదుపులోకి తీసుకువచ్చిన జువారి సిమెంట్ ఫైర్ సిబ్బంది

చింతలపాలెం(జనంసాక్షి)

చింతలపాలెం మండలం దొండపాడు గ్రామ పరిధిలో గల కాకతీయ ఫ్యాక్టరీ రోడ్డుపై సుమారు సాయంత్రం 4:25 గంటలకు ప్రభుత్వ విద్యుత్ తీగలకు ట్రాక్టర్ లో తీసుకు వెళ్తున్న వరి గడ్డి కట్టలు తగలడంతో మంటలు చెలరేగినట్లు ఫోన్ ద్వారా జువారి సిమెంట్ ఆఫీస్ కి సమాచా రం అందింది,వెంటనే స్పందించి మా అగ్నిమాపక వాహనాన్ని సంఘటనా స్థలానికి పంపించాము. అగ్నిమాపక సిబ్బంది తక్షణమే మంటలను విజయవంతంగా అదుపులోకి తీసుకువచ్చారు.గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.







అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

సూర్యాపేట(జనంసాక్షి):

వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పంతంగి దశరథ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో యాతాకుల అంజలి జనార్ధన్ ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితలక్షాది సహకారంతో వార్డులో ఇప్పటి వరకు 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు.గుడిసె లేని రాష్ట్రంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మైసయ్య, సాయి, సైదులు, రాములు, జ్యోతి, నహీమూన్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలోని సూర్య దేవాలయంలో సౌరహోమం, పూజలు

జాజిరెడ్డిగూడెం (జనం సాక్షి):



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఈ సందర్భంగా క్షేత్రంలో తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహా సౌరహోమాన్ని నిర్వహించారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజితజనార్ధన్‌స్వామి, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి, అర్చకులు భీమ్ పాండే , అంకిత్‌పాండే, భక్తులు పాల్గొన్నారు.

జనంసాక్షి

భద్రాచలం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షుడిగా బి.వి. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమరౌతు శ్రీనివాస్..
- విలేకరుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం..



భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి)

భద్రాచలం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చే రెండేళ్ల కాలానికి అధ్యక్షుడిగా బి.వి. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమరౌతు శ్రీనివాస్, కోశాధికారిగా వై. దుర్గా ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. పత్రికా విలేకరుల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వారి సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సోములు గిరిప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా దుద్దుకూరి జ్ఞానేందర్, గౌరవ సలహాదారులుగా జె.వి. రత్నం, కె. సత్యనారాయణ, ప్రజా సంబంధాల అధికారిగా విజ్జిగిరి రాజా కిరణ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్రంశెట్టి కృష్ణ, సోలేటి శ్రీశ్రీ, దిలీప్ కుమార్, రంజిత్ నాయక్, సత్యానంద్, కాటా సత్యం, జి. శ్రీనివాసరావు, చారుగుళ్ల రమేష్, నాయుడు, వెంకట్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

- విలేకరుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

ప్రెస్‌క్లబ్‌ను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా, విలేకరులకు కష్టసమయాల్లో అండగా నిలిచే వేదికగా తీర్చిదిద్దాలని సభ్యులు అభిప్రాయ పడ్డారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విలేకరులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్లు, ఆరోగ్య బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన భద్రత వంటి సమస్య లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. విలేకరుల కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యమిస్తూ, సభ్యుల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

- ఐక్యతతోనే అభివృద్ధి

పత్రికలు వేరైనా విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు ఒక్కటేనని, వాటి పరిష్కారానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని సభ్యులు పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను యువ విలేకరులకు అందించడంతో పాటు వృత్తిపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భద్రాచలం వంటి గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విలేకరులు మరింత చురుకైన పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు. ప్రెస్‌క్లబ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సభ్యులకు ఉపయోగపడే కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణపై దృష్టి సారించాలని నిర్ణయించారు. సభ్యులందరి సూచనలు, సలహాలతో క్లబ్‌ను అభివృద్ధి చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు నూతన కార్యవర్గ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పదవులను బాధ్యతగా స్వీకరించి సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని విలేకరుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ సలహాదారు జె. వెంకటరత్నం నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు.

ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవ పోరాటానికి

బిర్సా ముండా స్ఫూర్తి

- భద్రాచలంలో ఘనంగా భగవాన్ బిర్సా ముర్డా జయంతి వేడుకలు



భద్రాచలం నవంబర్ 15 (జనంసాక్షి)

ఆదివాసీ సమాజ హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం, ఐక్యత కోసం భగవాన్ బిర్సా ముండా సాగించిన పోరాటం నేటి తరా లకు స్ఫూర్తిదాయకమని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆదివాసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భద్రాచలంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆదివాసీ సంఘం నాయకులు, ప్రజాప్రతి నిధులు, యువ నాయకులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్షుడు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణదొర, సమితి ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పాయం రవి వర్మ పాల్గొన్నారు. ఆదివాసీల హక్కుల సాధన, సామాజిక అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణలో బిర్సా ముండా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా, పూనెం వీరభద్రం, తెల్లం రమణయ్య, గుండు శరత్, జగ్గా పుల్లయ్య, వీసాల కృష్ణయ్య, రేసు వసంతరావు, కుంజా సంతోష్ కుమార్, కంగాల భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలి

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 15 (జనంసాక్షి)

ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ అధ్యక్షతన ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్, జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం నిర్దేశించిన పరిమితమైన లక్ష్యంతో అనేకమంది అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం అదనపు బడ్జెట్ కేటాయించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు, సబ్సిడీ అందించాలని, ఎంపిక ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రతరమవుతోందని, చదువులు పూర్తి చేసుకున్న లక్షలాది మంది యువత ఉద్యోగాలు లేక తీవ్ర నిరాశ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ శాఖల వారీగా ఖాళీల వివరాలను ప్రకటించి స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ



భద్రత కల్పించాలని కోరారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి అందించాలని, యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. స్వయం ఉపాధి పొందాలనుకునే యువతకు అవసరమైన ఆర్థిక సహాయం, రుణాలు, సబ్సిడీలు సకాలంలో అందించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని, నిరుద్యోగ యువత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి అమలు, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులందరికీ ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో నిరుద్యోగ యువతను ఏకం చేసి ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బలమైన పోరాటాలు నిర్వహిస్తామని ఎన్.వి. రాకేష్, జక్కుల భరత్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ, నాయకులు తోట రమేష్, మామిడాల వెంకటేష్, పరికపల్లి మధు, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కోయగుడెం ఓ సి- 3 టెండర్లలో సింగరేణికి ప్రాధాన్యత ఇవ్వాలి



- పైవేటు సంస్థలకు అప్పగిస్తే సహించేది లేదు
- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య
- బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్

టేకులపల్లి, నవంబర్ 15(జనంసాక్షి):

కోయగూడెం ఓసి- 3 టెండర్లలో సింగరేణి సంస్థకే ప్రాధాన్యత నివ్వాలని, ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సహించ బోమని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు హెచ్చరించారు.ఆదివారం స్థానిక సిపిఐ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ది 17-11-2026 న బొగ్గు గనుల వేలం నిర్వహించను న్నారని, ఈ నేపథ్యంలో కోయగుడెం ఓసి-3 సింగరే ణి సంస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రవేటు సంస్థల కు కేటాయింపు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చోరువ తీసుకోవా లని వారు అన్నారు. ఇప్పటికే ఇల్లందు ఏరియాలో బొగ్గు గనులు మూతపడి వేలాది మంది కార్మికులు ఇతర ఏరియాలకు బదిలీ కావటం మూలాన ఇల్లందు బొసిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణికి బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లందును కాపాడవల్సిన భాద్యత రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై వుందని అన్నారు. సింగరేణికి ప్రాధాన్యత ఇవ్వకుం డా, ప్రైవేటు సంస్థలకు అప్పజెప్తుత్తే సహించేది లేదని,సింగరేణిని స్తంబింపచెస్తామని హెచ్చరించా రు. ఈ నేపథ్యంలో టేకులపల్లి బోడు సెంటర్లో రహదారి నిర్భంధం చేసి నిరసన తెలపనున్నామని వారు అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కోయగుడెం ఓసి-3 సింగరేణి కే కేటాయిస్తామని అనేక మార్లు పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట నిలబెట్టుకో వాలని వారు అన్నారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కోయగుడెం ఓసి-3 సాదనలో కార్మిక వర్గం,ప్రజలు మేదావులు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారామ్, ఇల్లందు పట్టణ, టేకులపల్లి మండల కార్యదర్శులు బాస్ శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారా యణ, గుగులోత్ రాంచందర్ నాయక్, ఎఐటియుసి టేకులపల్లి మండల నాయకులు ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీనివాస్, ఎఐవైఎఫ్ కర్లపూడి సుందర్ పాల్, ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ గుగులోత్ సోని తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి తీవ్రగాయాలు

హుజూర్‌నగర్ టౌన్ నవంబర్ 15 (జనంసాక్షి):

పోలీస్ స్టేషన్ పరిధిలోని దీక్షిత్‌నగర్ వద్ద గల బైపాస్ రోడ్డుపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణానికి చెందిన పంగా నాగరాజు (40) యల్లావుల సురేందర్ ఇరువురు TS29C2968 నంబరు గల ద్విచక్ర వాహనంపై బైపాస్ రోడ్డును దాటుతున్న సమయంలో, హుజూర్‌నగర్ నుండి మిర్యాలగూడ వైపు ఒఖ39చిఐ2449 నంబరు గల లారీని నడుపుకుంటూ వెళు న్న డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న పంగా నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా, ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న యల్లావుల సురేందర్‌కు గాయాల య్యాయి. లారీ డ్రైవర్ ఇలపోగు డేవిడ్ (39) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిట్టి పాదాలకు 'అంకుర' భరోసా

నెలలు నిండని పసికందుల భవితకు ఖమ్మం నడక!

- ✧ ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం వేళ అంకురా హాస్పిటల్ ఆధ్వర్యంలో భారీ 5కే వాక్
- ✧నెలలు నిండకముందే పుట్టినంత మాత్రాన భవిష్యత్తు ముగిసినట్లు కాదన్న వైద్య నిపుణులు
- ✧లకారం ట్యాంక్ బండ్ నుండి అంకురా హాస్పిటల్ వరకు హోరెత్తిన అవగాహన నినాదాలు



ఖమ్మం, నవంబర్ 15 (జనంసాక్షి):

తొమ్మిది నెలలు నిండకముందే ఈ లోకంలోకి అడుగుపెట్టే పసికందుల జీవితం ఓ నిరంతర పోరాటం. ఆ చిన్నారి గుండె చప్పుడుకు అండగా నిలవడానికి, ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆశల దీపం వెలిగించడానికి ఖమ్మం నగరం ఒక్కటై కదిలింది. ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంకురా హాస్పిటల్, ఆయు ఫౌండేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన '5కే అవగాహన వాక్' నగరవాసులను ఆలోచింపజేసింది. లకారం ట్యాంక్ బండ్ ఆహ్లాదకర వాతావరణం నుండి ప్రారంభమైన ఈ నడక, వైరా రోడ్డు మీదుగా అంకురా హాస్పిటల్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. కేవలం ఒక ర్యాలీలా కాకుండా, పసిప్రాణాల రక్షణకు సమాజం వేసిన ముందడుగులా ఈ కార్యక్రమం సాగింది.

చిన్నారి పాదాలు.. పెద్ద కలలు

ఈ సందర్భంగా అంకురా హాస్పిటల్ సీనియర్ పీడియాట్రిషియన్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చల్లగుళ్ల రాకేష్ భావోద్వేగపూరితమైన, ఆలోచనాత్మక సందేశాన్ని అందించారు. "నెలలు నిండకముందే భూమిపైకి వచ్చినంత మాత్రాన ఆ బిడ్డ భవిష్యత్తు అక్కడితో ముగిసిపోయినట్లు కాదు. ఆధునిక వైద్య సంరక్షణ, సరైన పోషకాహారం, అన్నింటికీ మించి తల్లిదండ్రుల అపారమైన ప్రేమ, శ్రద్ధ తోడైతే ఆ చిన్నారులు కూడా సాధారణ పిల్లల వలె ఎదిగి అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టించగలరు. ప్రపంచ ఆరోగ్య సంస్థ , యూనిసెఫ్ లెక్కల ప్రకారం మన దేశంలో ఏటా సుమారు 30.2 లక్షల మంది శిశువులు నెలలు నిండకముందే జన్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీమెచ్యూర్ శిశువుల సంరక్షణపై ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం నేటి తక్షణ అవసరం" అని ఆయన స్పష్టం చేశారు.

అపోహల తెరలు తొలగాలి.. బాధ్యత పెరగాలి

అంకురా హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, నెలలు నిండని జననాల పట్ల సమాజంలో వేళ్లూనుకున్న అపోహలను తుడిచివేయాలని పిలుపునిచ్చారు. "ప్రీమెచ్యూరిటీ అనేది కేవలం ఆసుపత్రి గోడల మధ్య పరిష్కారమయ్యే వైద్యపరమైన అంశం మాత్రమే కాదు; కుటుంబం, సమాజం కలిసి మోయాల్సిన ఒక సున్నితమైన బాధ్యత. గర్భిణీలలో ముందస్తు ప్రసూతి సంకేతాలను సకాలంలో గుర్తించి, ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేర్చగలిగితే ఆ బిడ్డ ప్రాణాలను, ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశాలు ఎన్నో రెట్లు మెరుగవుతాయి" అని ఆయన వివరించారు.

కదిలివచ్చిన సమాజం..

ఈ ఆశయ సాధనలో పాలుపంచుకునేందుకు ఐఎంఏ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సభ్యులు, అంకురా హాస్పిటల్ వైద్య సిబ్బంది, నర్సింగ్ వాలంటీర్లు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పసికందుల భవిత కోసం అడుగులు వేసిన ప్రతి ఒక్కరికీ అంకురా యాజమాన్యం తరపున రామారావు, రమేష్, అన్వేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, కార్యక్రమం ప్రశాంతంగా సాగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



నూతన ఎ సి బి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎ సి బి డి ఎస్ పి వై రమేష్

ఖమ్మం టౌన్ నవంబర్,(15) జనంసాక్షి..

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎ సి బి కార్యాలయాన్ని విడివోస్ కాలనీ నుండి పాత మున్సిపల్ టి ఆఫీస్ లో కినూతన కార్యాలయాన్నిఆదివారం ఎ సి బి డిఎస్ పి వై రమేష్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎసిబి పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అనేక కార్యాలయాలలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీనెంబర్ 1064కు సమాచారం అందించాలని ఆయన సూచించారు వివరాలు గోప్యంగా ఉంచుతామని అవినీతి అక్రమాలు అరికట్టడంలో ప్రజలు కు.సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సీపీఐ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ



ఖమ్మం రూరల్, నవంబర్ 15:(జనంసాక్షి)

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు, 32వ వార్డు సీపీఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి,సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సీపీఐ నాయకులు వెన్నం భాస్కర్, గణపారపు వీరబాబు, గుణగంటి శ్రీనివాసరావు, సురభి సాయి, సాంబశివరావు, కొప్పుల కిరణ్, కొప్పుల పవన్, దండి రమేష్, దండి రవి, మేళ్లచెరువు సాయి, నాని, కొప్పుల భద్రయ్య , సాయిబృందావన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 15 (జనంసాక్షి)

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా,పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయానికి విశేష సేవలు అందిస్తూ, నిరంతరం పుస్తక పఠనాన్ని కొనసాగిస్తున్న సీనియర్ సిటిజన్ పాఠకులను చైర్మన్ ఘనంగా సన్మానించినారు. అనంతరం పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు బుక్ రీడింగ్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు, పుస్తకాల ప్రాధాన్యత, రచయితల ఆలోచనలు, విజ్ఞానాభివృద్ధిపై బుక్ టాక్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ సి. మల్సూర్, గ్రేడ్-3 లైబ్రేరియన్లు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్లకు మోక్షం ఎప్పుడో?

- ❑సర్వేల పేరుతో కాలయాపన.. బిల్లుల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు!
- ❑మొదటి విడత బకాయిలు చెల్లించి.. రెండో విడత ఇళ్లను వెంటనే మంజూరు చేయాలి
- ❑బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మర్రి మల్లారెడ్డి



అశ్వాపురం నవంబర్ 15 (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో పేద ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఃభీ పార్టీ అశ్వాపురం మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి విమర్శించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం సర్వేలపై సర్వేలు నిర్వహిస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఇదిగో ఇళ్లు.. అదిగో ఇళ్లు అంటూ పేద ప్రజలకు ఆశలు కల్పిస్తూ వారి సహనంతో చెలగాట మాడుతోందని మండిపడ్డారు. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా జాప్యం చేయడం సరైన విధానం కాదన్నారు. మరోవైపు మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి స్లాబ్ దశకు చేరుకున్నప్పటికీ స్లాబ్ బిల్లులు, ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన పేదలు బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ స్లాబ్ బిల్లులు, ఈజీఎస్ బిల్లులు, ఫైనల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన మంజూరు చేయడంతో పాటు, అర్హులైన పేద కుటుంబాలకు అధిక సంఖ్యలో ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.పేదల సొంతింటి కలను సర్వేల పేరుతో సాగదీయకుండా, ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మర్రి మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

జనంసాక్షి



అవకాశవాదంతోనే విభజిత రాజకీయాలు

- సంఘం అంటే వనభోజనాలు కాదు.. కాపులందరి ఐక్యత కోరుకోవడం
- రాబోయే ఎన్నికల్లో ఖమ్మం కార్పొరేషన్ కైవసం దిశగా కాపులు కదలాలి
- మేకల సంగయ్య కాపు సంఘానికి కూడబెట్టిన ఆస్తులపై వివరణ ఇవ్వాలి
- కార్తీక వన సమారాధనలో తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ
- ఏపీ నుంచి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు
- ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఖమ్మం, (జనంసాక్షి) :

అవకాశవాదం, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొందరు విభజిత రాజకీయాలకు పూనుకుని పిచ్చివాగుడు వాగుతున్నారని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ మండిపడ్డారు. సంఘం అంటే ఒకచోట చేరి భోజనాలు చేయడం కాదని, విడిపోయినా కూడా కాపులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడమని ఉద్ఘాటించారు. ఆదివారం ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో అట్టహాసంగా నిర్వహించిన మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవం కృష్ణ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, మున్నూరు కాపు జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేదికకు అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ వన భోజనాలు నిర్వహించి గొప్పలు చెప్పుకునే నాయకులు ఏనాడు కాపు కులస్తులకు అండగా నిలవలేదని విమర్శించారు. సంఘం అంటే కేవలం భోజనాలు పెడితే సరిపోదని, కాపులకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడే ఒక ధైర్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో ఒక కాపు సంఘ ముద్దుబిడ్డగానే గుర్తించి కేసీఆర్ తనకు ఖమ్మం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని వివరించారు. తనను మనస్ఫూర్తిగా నమ్మిన కారణంగానే ఆయన తన ఇంట్లో బస చేశారని గుర్తు చేశారు. దీన్ని కూడా కొందరు హర్షించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేస్తున్న సమయంలోనూ అనేక రకాలుగా కుట్రలు పన్ని మార్కెట్లో గొడవలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కాపు కులస్తుడైన వి. హనుమంతరావు కూడా ప్రత్యర్థులకు మద్దతు పలికి తనకు వ్యతిరేకంగా విషం చిమ్మడం విచారకరమని పేర్కొన్నారు. కాపు సంఘం అధ్యక్షుడిగా పని చేసిన మేకల సంగయ్య సంఘం సంక్షేమం కోసం అనేక ఆస్తులను కూడపెట్టారని గుర్తు చేశారు. ఆ ఆస్తులు ప్రస్తుతం కొందరు కబ్జాలో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. సదరు ఆస్తులపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడచిన 11 ఏళ్లుగా ఒకే ఒక్కరు ఆ సంఘానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారని సదరు నాయకుడు వన భోజనాలు తప్ప మున్నూరు కాపుల సంక్షేమంపై ఏనాడు చర్చించిందిలేదని దుయ్యబట్టారు. రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ కైవసమే ప్రధాన ఎజెండా కాపులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో రాపర్తి రంగారావు, నాగమల్లిక పని చేశారని, భవిష్యత్తులోనూ కార్పొరేషన్ వేదికగా మున్నూరు కాపుల నాయకత్వం వర్ధిల్లాలని దిశా నిర్దేశం చేశారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాపు సంఘ నాయకులు శభాసు శ్రీనివాస్ ఎర్ర శ్రీకాంత్ పొదిల దేవేందర్ తదితరులకు సభా వేదిక నుంచి నివాళి అర్పించారు నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

కాపుల శాతం తగ్గడంపై ప్రశ్నించేది ఎవరు..?

మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాపుల సంఖ్యాబలం 18 శాతంగా ఉందని, తాజాగా ఆ సంఖ్య 3.5 శాతానికి తగ్గిపోయిందని మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఏ సంఘ నాయకుడు ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఏబిసిడి వర్గీకరణ విషయంలో తమకు ఒక శాతం అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఒక ఉద్యమమే లేవనెత్తారని తెలిపారు. అలా ప్రశ్నించిన కారణంగా ప్రస్తుతం సీఎం పరిశీలనలో వారి సమస్య ఉందని పేర్కొన్నారు. అలాంటిది మున్నూరు కాపుల సంఖ్యాబలం తగ్గడంపై ప్రశ్నించకపోవడం వల్లే ప్రభుత్వాలు కాపులను బలహీనం చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ మంత్రివర్గంలో కూడా గతంలో ఐదు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని, తాజాగా తెలంగాణ క్యాబినెట్లో ఒక్క కాపు నేత కూడా లేకపోవడం శోచనీయమన్నారు. అధికార యంత్రాంగం లో క్రమంగా మున్నూరు కాపులు నిర్వీర్యం అవుతు న్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా వ్యాపారపరంగా, ఉద్యోగ పరంగా, అనగదొక్కబడుతున్న మున్నూరు కాపు కుటుంబ సభ్యులను మనందరం ఐక్యంగా పోరాడి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి కూడా వెనకాడవద్దని తెలిపారు. తోటి నాయకత్వంపై కక్షపూరితంగా వ్యవహరిస్తే ఐక్యత చాటలేరని గుర్తు చేశారు. కాపు కులస్తులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ సమస్య వస్తే పరిష్కారం కోసం ఏకతాటిపై ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.





రాష్ట్రాలు విడిపోయిన రాంబాబు మా వాడే..

ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు

తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయినా అంబటి రాంబాబు ఎప్పటికీ ఇరు రాష్ట్రాల మున్నూరు కాపు కుటుంబీకుడేనని ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తనపై దాడి చేసిన సమయంలో తెలంగాణ నుంచి కూడా పలువురు కాపు కులస్తులు తనకు ఫోన్ చేసి విచారం వ్యక్తం చేశారని, కారకులపై కఠిన చర్యకు డిమాండ్ చేశారని తెలిపారు. ఇది తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని వివరించారు. ఏ పార్టీలో పని చేసినప్పటికీ కులమనేది ఒక గొప్ప అండ, చెప్పలేనంత మనోధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎన్నో విభేదాలు ఉన్నప్పటికీ కాపులం ఐక్యంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు ఐక్యం కాకపోతే ఈ సమాజంలో కాపులను లెక్కచేయరన్నారు. ఆర్ జె సి కృష్ణ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఈ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. ఏ పార్టీలో పని చేసినా నిజమైన సేవ చేసే వాడే మున్నూరు కాపు గర్వంగా చెప్పారు. ఏ సమయంలో ఎలాంటి ఆపద వచ్చిన కాకితో కబురంపితే వచ్చి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవానికి నీరజారెడ్డి యాంకర్ గా వ్యవహరించగా సింగర్ సంపత్ సినీ గీతాలతో అలరించారు. మన తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింపజేసేలా చూపిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే హర్షిత, కీర్తన చిన్నారుల భరతనాట్యం అబ్బురపరిచింది. మొత్తం మీద సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్, వైసిపి అవనిగడ్డ అధ్యక్షుడు కడవకొల్లు నరసింహారావు, ఖమ్మం సుడా మాజీ చైర్మన్, కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు విజయకుమార్, సలహాదారు లక్కినేని రఘు, గౌరవాధ్యక్షుడు బచ్చు మధు, అడ్వైజర్ ఆకుల మూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వర్లు, మూలగుండ్ల శ్రీహరి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాపు సంఘం ట్రెజరర్ పిన్ని కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లక్కినేని సుధీర్, కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ మదూరి సైదారావు, నగర అధ్యక్షుడు కనకం భద్రయ్య, మహిళ అధ్యక్షురాలు రంగరాజు ఊర్మిళ, యూత్ ప్రెసిడెంట్ మాటేటి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్ర జ్ఞానేశ్, జేఏసీ జిల్లా ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు, నాయకులు రాపర్తి రాజా, నరాల నరేష్, తోట కనకారావు, రాకం శ్యామ్, పెద్దిబోయిన నాగరాజు, మాటేటి రవి, బండి నవీన్, వెన్న పండు, పత్తి శ్రీనివాస్, ఆకుల లక్ష్మి, రాధిక, సరస్వతి, మాటేటి రామారావు, హరినాథ్ పాల్గొన్నారు. అలాగే గౌడ సంఘ నేత కత్తి నెహ్రూ గౌడ్, పద్మశాలి సంఘ నేత బొమ్మ రాజేశ్వరరావు ఈ వన సమారాధనలో పాల్గొని సంఘీభావం పలికారు.



పంచాయతీ తీర్మానానికీ దిక్కులేదా..?

○ పంచాయతీ తీర్మానాన్ని బేఖాతరు చేసి.. ప్రహరీ కూల్చివేత!

○ ఇంటి వస్తువులు రోడ్డుపాలు.. కుటుంబానికి ప్రాణహాని బెదిరింపులు..

చింతపల్లి, నవంబర్ 15(జనంసాక్షి)

గ్రామపంచాయతీ తీర్మానం.. అధికారుల సూచనలు.. అన్నీ ఉన్నా బాధితుడికి న్యాయం దక్కడం లేదా? పంచాయతీ రికార్డులను పరిశీలించి ప్రహరీ నిర్మించుకోవాలని సూచించిన అధికారుల మాటలకు విలువ లేకుండా పోయిందని చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని విరాట్ నగర్ కాలనీకి చెందిన పోలోజు బ్రహ్మచారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ తీర్మానం ఆధారంగా నిర్మించుకున్న ప్రహరీ గోడను కొందరు కూల్చివేశారని, ఇంటి లోపల ఉన్న వస్తువులను రోడ్డుపై పడేశారని ఆరోపించారు. అంతేకాకుండా తమ కుటుంబాన్ని చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులను ఆశ్రయించారు.



తీర్మానం చేసి.. నిర్మించుకున్నాక కూల్చివేత!

గొల్లపల్లి గ్రామపంచాయతీలో అక్టోబర్ 7న సర్పంచ్ అనంతుల శ్రీనుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పోలోజు బ్రహ్మచారి ఇంటికి సంబంధించిన ఇంటి నంబర్లు, పన్ను వివరాలు, పంచాయతీ రికార్డులను పరిశీలించినట్లు బాధితుడు తెలిపారు. విరాట్ నగర్ కాలనీలోని ఇంటి నంబరు 1-19, అసెస్మెంట్ నంబరు 19కు సంబంధించిన వివరాలను పరిశీలించి, సదరు ఇల్లు తనదేనని తీర్మానించినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ అనంతుల శ్రీనుగౌడ్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ సూచనల మేరకు ప్రహరీ గోడ నిర్మించుకున్నట్లు వివరించారు.

రాత్రికి రాత్రే ప్రహరీ నేలమట్టం!

శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో గుడిపాటి శివశంకర్, గుడిపాటి బుజాత, గన్నోజు సరిత, పోలోజు అనురాధ తమ ఇంటి వద్దకు వచ్చి ప్రహరీ గోడను కూల్చివేశారని బ్రహ్మచారి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. షామియానా కింద ఉన్న ఇంటి వస్తువులను రోడ్డుపై పడేసి, దుర్భాషలాడుతూ మారణాయుధాలతో చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. వారి నుంచి తప్పించుకునేందుకు మరో ఇంట్లో తలదాచుకోవాల్సి వచ్చిందని, అప్పటి నుంచి కుటుంబ సభ్యులు భయాందోళనలో ఉన్నారని వాపోయారు.

అధికారులు స్పందించాలి.. కుటుంబానికి రక్షణ కల్పించాలి

ఈ ఘటనపై శనివారం చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి కి బాధితుడు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం, ఇంటి పన్ను వివరాలు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ప్రహరీ కూల్చివేతతో జరిగిన ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ, రెవెన్యూ అధికారులు, పోలీసులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఇంటి స్థల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని బ్రహ్మచారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పలుమార్లు తమపై దాడులకు పాల్పడుతున్నారని, ప్రాణభయం ఉందని పేర్కొంటూ కుటుంబానికి తగిన పోలీసు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పంచాయతీ తీర్మానానికే రక్షణ లేకపోతే సామాన్యులకు న్యాయం ఎక్కడ? అనే ప్రశ్నను ఈ ఘటన లేవనెత్తుతోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.





మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

ఆత్మకూరు (ఎం)నవంబర్ (15) జనంసాక్షి

మండలం లో ని మొరిపిరాల గ్రామానికి చెందిన ముప్పిడి అశోక్ రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య అండగా నిలిచారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.

ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు తరలివెళ్లిన సీపీఎం పార్టీ శ్రేణులు

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):

నల్లగొండలో మొదలైన కిసాన్ జాతీయ 36వ మహాసభలకు జాజిరెడ్డిగూడెం మండలం నుంచి ఆదివారం సీపీఎం, సీపీటీయూ, కేవీపీఎస్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆదివారం వాహనాలలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మండల నాయకులు శిగ వెంకన్న, విజయ్, అబ్బులు, అవిలయ్య, శిగ శ్రీను, రాములు, శేఖర్ తదితరులు ఉన్నారు.



ఎదుల నుండే సాగునీరు అందించాలి

ప్రాజెక్టులను నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

చౌటుప్పల్ నవంబర్ 15(జనంసాక్షి)

మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు ఎదుల నుండి సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కేంద్రంలో కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన శుభకార్యానికి హాజరై అక్కడ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్టులను పూర్తి చేసి బీడు భూములను సస్యశ్యామలం చేయాలని కోరారు. ఎల్ ని నో ప్రభావంతో వాతావరణ మార్పుల వల్ల రాష్ట్రంలో తీవ్ర కరువు ఏర్పడిందన్నారు, రైతులను, పేద ప్రజలను ప్రభుత్వం ముందస్తు ఆదుకోవాలని కోరారు. పంటల సాగులో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, పంట బీమా అందించడంతోపాటు పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా డిపిఆర్ ప్రభుత్వ అనుమతులు జారీచేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించేందుకు రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, బత్తుల సుధాకర్, అంజయ్య, నీల భిక్షపతి, దాసరి మనోహర్, ఉబ్బు దర్శన్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ఎంపిక

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత బాధ్యతగా పనిచేయాలి: డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ, నవంబర్ 15(జనం సాక్షి)

నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికైన డాక్టర్ కొర్ర కిషన్ నాయక్‌ను ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ గత ఐదేళ్లుగా ప్రజా ఉద్యమాలు, బహుజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఐదేళ్ల క్రితం ఆర్టీఐ సంఘాన్ని స్థాపించి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని ప్రశంసించారు.మన నియోజకవర్గానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయిలో ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, అప్పం వీరయ్య, డాక్టర్ బాషా నాయక్, గడిగ విజయభాస్కర్, చెరుకు నాగరాజు, బుషరాజు నిరంజన్, కొమ్ము శైలేందర్, సైదులు, లైబ్రేరియన్ శారద తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చు

- అధునాతన వైద్య సాంకేతికతతో సమర్థవంతమైన చికిత్స
- క్యాన్సర్‌పై అపోహలు వీడాలి.. లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు
- అవగాహన సదస్సులో ఆంకాలజిస్ట్ డా. సోమ శ్రీకాంత్



భువనగిరి, నవంబర్ 15 (జనంసాక్షి):
క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్సతో వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశాలు మెరుగుపడతాయని యశోద ఆసుపత్రి ఆంకాలజిస్ట్ డా. సోమ శ్రీకాంత్ తెలిపారు. క్యాన్సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను వీడి, ముందస్తు పరీక్షలు, ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.అవగాహన సదస్సు నిర్వహణక్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సంకల్ప్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీ నిపుణుడు డా. సోమ శ్రీకాంత్ పాల్గొని వ్యాధి నివారణ, చికిత్సా విధానాలను వివరించారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు, మద్యపానం క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయని పేర్కొన్నారు.అధునాతన చికిత్సా విధానాలుప్రస్తుతం అందుబాటులో ఉన్న రోబోటిక్ క్యాన్సర్ సర్జరీ, లాపరోస్కోపిక్ విధానాలతో తక్కువ కోతలతోనే సంక్లిష్ట శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఆర్-లినాక్ (ఓఖీ-ఒతినిజీఉ) సాంకేతికతతో ఆరోగ్యకరమైన కణాలకు తక్కువ నష్టం కలిగేలా కణితులపై కచ్చితమైన రేడియేషన్ చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, జన్యు పరీక్షలు (), కార్-టి సెల్ ( ) చికిత్సలు క్యాన్సర్ బాధితులకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు.

మహిళలు ముందస్తు పరీక్షలు చేయించుకోవాలిమహిళల్లో ఎక్కువగా కనిపించే రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ (ఊఖఎ) వ్యాక్సినేషన్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని తెలిపారు. అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.మానసిక స్థైర్యం కూడా ముఖ్యంక్యాన్సర్ చికిత్సలో వైద్య సేవలతో పాటు బాధితులకు మానసిక ధైర్యం కల్పించే కౌన్సెలింగ్, పౌష్టికాహార సూచనలు కూడా అవసరమని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని ఉచిత స్క్రీనింగ్ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యశోద ఆసుపత్రి ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వైద్య సిబ్బంది సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకల నాగమణి మృతి పట్ల పలువురి సంతాపం



కనగల్లు, నవంబర్ 15 (జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బాబా సాహెబ్ గూడెం వార్డు సభ్యులు మేకల నరసింహ సతీమణి మేకల నాగమణి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె పార్థివ దేహం పై పూల మలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అనుపు రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ఆర్టిఏ జిల్లా సభ్యులు కె రాజిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, సర్పంచులు పోచమల్ల సురేష్, గోగు గోవర్ధన్ రెడ్డి, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, రావుల మల్లేష్, మాజీ సర్పంచులు సుంకిరెడ్డి రమణారెడ్డి, రాజాలు, దళిత సంఘాల నాయకులు సంతాపం ప్రకటించిన వారిలో ఉన్నారు.

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు



రామన్నపేట, నవంబర్ 15 (జనంసాక్షి):
రామన్నపేట పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ తెలిపారు. పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల, పాడిపంటలు బాగుండాలని కోరుతూ ఈ సామూహిక వ్రత పూజలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారి ఎం శ్రీనివాస్ చార్యులు వ్రత పూజల అనంతరం దంపతులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపెల్లి సురేష్ సుమలత, బాసరాజు అశోక్ కుమార్ ఇందు , తాటికొండ కిరణ్ కుమార్ స్వాతి,లవణం నరేందర్ పావని, లవణం బాలు భావన, సోమ నరసింహ చారి,గంజి నరేష్, కామిశెట్టి రాధా కిషన్, మంజుల, ఆదిలక్ష్మి, గంగుల రమ్య,సింధు,ఉష, దివ్య, జ్యోతి, హర్షిని, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):
జాజిరెడ్డిగూడెం మండలానికి నూతనంగా చేయూత పథకం కింద మంజూరైన పింఛన్ల పత్రాలను సోమవారం తిరుమలగిరిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని జాజిరెడ్డిగూడెం మండల ఎంపీడీఓ పల్లపు ఝాన్సీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 448 మందికి మంజూరి పత్రాలు వచ్చాయని, మరికొందరికి రానున్నాయని చెప్పారు. పింఛన్ దారులు కార్యక్రమానికి హాజరై మంజూరు పత్రాలు పొందాలని కోరారు.

పర్సాయపల్లి శివాలయంలో భక్తి శ్రద్ధలతో కార్తిక పూజలు

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):
పవిత్ర కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా పర్సాయపల్లి శివారులోని శివాలయంలో భక్తి శ్రద్ధలతో కార్తిక మాస పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు అలాగే ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజు ఈ ఆలయంలో కార్తిక మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజశర్మ, నిర్వాహకులు కొప్పుల విష్ణువర్ధన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, రమేష్‌రెడ్డి, భక్తులు రాగి అనిల్, హుస్సేన్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వర స్నేహం వేడుకల్లో కళాకారుల సందడి

పాటలు, నృత్యాలతో హోరెత్తిన సాంస్కృతిక కార్యక్రమాలు



మిర్యాలగూడ (జనంసాక్షి):
పట్టణంలోని బీసీ భవన్‌లో ఆదివారం స్వర స్నేహం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంస్కృతిక వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు చెందిన పలువురు కళాకారులు హాజరై తమ గాన, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. పాటలు, నృత్యాలతో బీసీ భవన్ కోలాహలంగా మారింది.ఈ సందర్భంగా స్వర స్నేహం వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాల్ ఆచార్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న కళాకారుల ప్రతిభను వెలికితీసి, వారికి తగిన గుర్తింపు కల్పించాలనే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని కళా నైపుణ్యాలను తగిన వేదికలపై ప్రదర్శించి ప్రతిభను చాటుకోవాలని సూచించారు.అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. వివిధ కళారూపాల ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కర్పూరం జ్యోతి, పెరంబుదూర్ స్వర్ణమంజరి, జ్యోతి, శ్రావ్య, సౌమ్య, భిక్షపతి, గాయత్రి, నిర్మల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

వాహన తనిఖీల్లో 10 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు



చింతపల్లి, నవంబర్ 15 (జనంసాక్షి):
చింతపల్లి మండలం విటి నగర్, మాల్ ప్రధాన రహదారిపై చింతపల్లి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి మొత్తం 10 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్డు భద్రతా నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తమతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.



తిమ్మాపురంలో బొడ్డు వంశీయుల
అపూర్వ సమ్మేళనం

జాజిరెడ్డిగూడెం(జనంసాక్షి):
జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు వంశస్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. గత 40 ఏళ్లుగా బొడ్డు వంశస్థులు ప్రతి ఏటా గ్రామంలో ఒకే చోటుకు చేరి సమ్మేళనాన్ని జరుపుకుంటున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన బొడ్డు వంశస్థులందరూ ఒకే చోటుకు చేరి ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణంలో సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ప్రతి ఏటా ఒకసారి ఇలా కలుసుకుంటామని చెప్పారు. అనంతరం సన్మానించుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వంశస్థులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి మిర్యాలగూడ జిల్లా సాధించాలి
జిల్లా సాధన ఉద్యమాన్ని ఉధృతం చేయాలి.. అఖిలపక్ష నాయకుల పిలుపు

మిర్యాలగూడ(జనంసాక్షి):



మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని, రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి జిల్లా సాధన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని జిల్లా సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష, ప్రజాసంఘాల సమావేశంలో తమ్మడబోయిన అర్జున్, తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్, బీజేపీ నాయకుడు చిలుకూరి శ్యామ్, ఎంసీపీఐ నాయకుడు పోతుగంటి కాశీలు మాట్లాడారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న నూతన జిల్లాల ఏర్పాటు ప్రయత్నాల్లో మిర్యాలగూడ జిల్లాను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమం చేపట్టాలని సూచించారు.జిల్లా ఏర్పాటుకు రాజకీయ పార్టీల నాయకులకు వినతిపత్రాలు సమర్పించడం, ప్రజల్లో చైతన్యం కల్పించడం, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వంటి కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రజల ప్రయాణ ఇబ్బందులు తొలగించి, సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధి అవకాశాల పెంపునకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా సాధన ఉద్యమానికి అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపి భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ధనుంజయ నాయుడు, గుండెబోయిన నాగేశ్వరరావు, మాలోతు దశరథ నాయక్, దాసరాజు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

రామసహాయం జనార్థన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నూతనకల్ నవంబర్ 15 (జనంసాక్షి)
నూతనకల్ మండలం బికుమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ సహాయం జనార్ధన్ రెడ్డి మరణించడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఆదివారం ఉదయం జనార్దన్ రెడ్డి మరణించిన వార్త తెలిసిన వెంటనే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బికుమల్ల గ్రామానికి చేరుకొని జనార్దన్ రెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనార్ధన్ రెడ్డి గారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మమత-అనుప్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్, కృష్ణా ప్రశాంత్, పచ్చిపాల వెంకన్న, బంటు బద్రి, కారింగుల రవి ,గాజుల రాజు, సంద రవి, బత్తిని వెంకటేష్,పులిగిల్ల లింగన్న,గణేష్× గ్రామ కాంగ్రెస్ నాయకులు బొల్లేపల్లి అశోక్, సమ్మెట సుధాకర్ ములకలపల్లి గణేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



చెరువు బోర్ల సీజ్ ఎప్పుడు?
అధికారుల హడావుడి కంటితుడుపేనా!

- పత్రికల్లో వార్తలు రాగానే తూతూమంత్రంగా విచారణ
- సీజ్ చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా కానరాని చర్యలు
- తాజాగా చెరువు వద్ద ఇరువర్గాల మధ్య పంచాయతీ
- క్షేత్రస్థాయిలో అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారా?.. గ్రామస్తుల నిలదీత



మాడుగులపల్లి, నవంబర్ 15 (జనంసాక్షి): నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం కోయలపాడు గ్రామం లోని చెరువు శిఖం భూముల కబ్జా, అక్రమ బోర్ల తవ్వకం వ్యవహారం రోజు రోజుకూ తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది. చెరువు భూములను ఆక్రమించి అక్రమం గా బోర్లు వేశారంటూ గ్రామస్తుల ఆరో పణల నేపథ్యంలో గతంలో పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. వార్తలు రాగానే హడావుడిగా రంగంలోకి దిగిన సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి లో విచారణ జరిపి అక్రమ బోర్లను తక్షణమే సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధికారులు హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా నేటికీ ఒక్క బోరును కూడా సీజ్ చేయకపోవడం వెనక ఆంతర్యమేంటని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

చర్యలు శూన్యం.. పంచాయతీల తంతు!
అధికారుల ఉదాసీనత కారణంగా అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు బోర్లను సీజ్ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తుండటంతో, తాజాగా ఈ వివాదం పై చెరువు వద్ద ఇరు వర్గాల మధ్య పంచాయతీ జరిగినట్లు సమాచారం పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు హడావుడి చేయడం, ఆ తర్వాత చర్యలను గాలికొదిలేసి తెరవెనుక పంచాయతీలకు ఆస్కారం కల్పించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉన్నతాధికారుల జోక్యానికి డిమాండ్
చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురైతే పశువుల మేతకు, సాగునీటి వనరులకు తీవ్ర విఘాతం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం విచారణల పేరుతో కాలయాపన చేయకుండా, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కోయలపాడు చెరువులోని అక్రమ బోర్లను వెంటనే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కిందిస్థాయి సిబ్బంది తీరుపై విచారణ జరిపి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డిల్లీ వేదికపై యరగండ్లపల్లి కీర్తి పతాకం!

- సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్‌కు జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు
- జాతీయ స్థాయిలో గ్రామ కీర్తిని చాటిన వల్లంల సంతోష్ యాదవ్
- గ్రామాభివృద్ధి, ప్రజాసేవకు జాతీయ గుర్తింపు.. ఢిల్లీలో ఘనంగా అవార్డు ప్రదానం

మర్రిగూడ, నవంబర్15 (జనంసాక్షి)
నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్‌కు ప్రతిష్ఠాత్మక జాతీ య ఉత్తమ సర్పంచ్ పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో గల గద్వాల్ భవన్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సంతోష్ యాదవ్ అవార్డును స్వీకరించారు. గ్రా మాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవ, అంకితభావం, ప్రజలకు అం దించిన సేవలను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేశారు.

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే అంబులెన్స్ అందజేత
సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే గ్రామ ప్రజల వైద్య అవసరాలను దృష్టి లో ఉంచుకొని అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించడం ఆయన సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్య క్రమాలు, పోలియో చుక్కల పంపిణీ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మహిళా సాధికారత, మహిళా సంఘాల అభివృద్ధి, పారిశు ధ్యం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. రైతుల సంక్షేమం, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కృషి చేశారు.



యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించారు.

కేంద్ర బృందం సందర్శనతో ప్రత్యేక గుర్తింపు
యరగండ్లపల్లి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు వీబీ-గ్రామీణ్ కార్యక్రమానికి సంబం ధించిన కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించడం మరో విశేషం. తాగు నీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపా యాలు, మహిళా సంక్షేమం, రైతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి.

గ్రామానికి గర్వకారణం
ఢిల్లీలో జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడంతో యరగండ్లపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఒక గ్రామ సర్పంచ్‌గా ప్రారంభించిన సేవా ప్రయాణం జాతీయ స్థాయి పురస్కారం వరకు చేరడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ పురస్కారం గ్రామాభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

